www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | మంగళవారం 09, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 198 | పేజీలు: 08 | వెల: 5/



## తెలంగాణలో ప్రతిపక్షమే లేదు

- 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నాం
- రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు
- గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2లో...




# తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్

**చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌తో పోటీ**

- క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ నిర్ధేశించాం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించాం.
- తెలంగాణలో అపారమైన అవకాశాలు
- తెలంగాణలో కూడా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ నమూనా
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య): దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నాం. ఇందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం

తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014లో సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు కల సాకారమైంది. భారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం. దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి, మనమేం




సాధించగలమో చెప్పాలని నిపుణులను కోరా. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడింది. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు, తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం. ప్రజల మద్దతు కోరుతాం. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నాం. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నాం. ఈ విజన్ రూపొందించడంలో సహాయపడిన వారందరికీ ధన్యవాదాలు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు ఇక్కడకు రావడం మన అదృష్టంగా భావిస్తున్నాం.

మిగతా 2లో..

## తొలి రోజున చారిత్రాత్మకంగా పెట్టుబడులు

- విజయవంతమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- ఆర్థిక సదస్సులో పెట్టుబడుల వెల్లువ
- ఒకేరోజు 35 కుపైగా ఎంవోయూలు.. రూ. 2.43 లక్షల కోట్ల పెట్టుబడులు.

హైదరాబాద్,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య): భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైంది. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ విజన్ ఆవిష్కరణకు నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సు తొలిరోజున పేరొందిన కంపెనీలు దేశ విదేశాల ప్రతినిధులు పారిశ్రామి కవేత్తల దృష్టిని అమితంగా ఆకట్టుకుంది. ఉద్యోగావకాశాల సృష్టికి దోహదపడనున్నాయి. ప్రముఖ సంస్థలు, పెట్టుబడిదారులు, మరియు అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ముందుకువచ్చాయి. ప్రత్యేకంగా, పునరుత్పాదక ఇంధనం, బయోటెక్, సినిమా నిర్మాణం, మీడియా, విద్య, టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు రావటం విశేషం.

### ప్రధాన పెట్టుబడులు:

భారత్ ఫ్యూచర్ సిటీలో బ్రుక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి - రూ. 75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, డీప్ టెక్ హబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. పునరుత్పాదక



తొలిరోజే సుమారు రూ..2.43 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పం దాలు కుదిరాయి. 35 ఎంఓయూల పై సంతకాలు జరిగాయి. దీని ద్వారా తెలంగాణ రాష్ట్రం "విజన్ 2047" దిశగా వేగంగా పయనిస్తున్న ఆర్థిక శక్తిగా తన సుస్థిర స్థానాన్ని చాటుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తొలి రోజు డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పలు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేశారు. తెలంగాణలో పెట్టుబడులకు మన దేశంతో పాటు ఇతర దేశాల నుంచి ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. దీంతో ఒకే రోజున రూ. 2.43 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించింది. ఈ పెట్టుబడులు రాష్ట్ర అభివృద్ధికి, పెద్ద ఎత్తున విద్యుత్తు, ఈవీ ఇన్ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ - రూ. 27,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. SIDBI స్టార్ట ప్లకు రూ.1,000 కోట్లు పెట్టుబడులకు ముందుకు వచ్చింది. వరల్డ్ ట్రేట్ సెంటర్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు రూ. 1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.

ఈవ్రెన్ యాక్సిస్ ఎనర్జీ రూ.31500 కోట్లతో సోలార్ పవర్ , విండ్ పవర్ మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. మెఘా ఇంజనీరింగ్ గ్రూప్ రూ.8 వేల కోట్లతో సోలార్, పంప్డ్ స్టోరేజ్, ఈవీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. ఏరోస్పేస్ డిఫెన్స్ రంగాల్లో ఎమ్మార్వోతో పాటు కార్గో విస్తరణకు జీఎంఆర్ గ్రూప్ రూ. 15,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.

మిగతా 2లో..

## నిర్వహణ లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

- భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు
- మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం
- రాజ్యసభలోపౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు




న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం

మిగతా 2లో..

## భవిష్యత్తు కోసం ఎదురుచూడం... నిర్మిస్తాం

- మా ప్రతి అడుగు, ఆలోచన భావితరాల కోసమే
- "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం
- 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా దార్శనికతతో కూడిన అడుగులు
- "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,హైదరాబాద్,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య): భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా "రేపటి తెలంగాణ" కోసమే అని వివరించారు."ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్ గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టైనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అని అన్నారు.

భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినా దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి




ఉందన్నారు. 2024 - 2025 లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని వివరించారు. రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు.

రాష్ట్ర ఇండస్ట్రియల్ జీవీఏ 12.6 శాతం వృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. మాన్యుఫ్యాక్చరింగ్, కన్ స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి

మిగతా 2లో..

## జీరో-ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా తెలంగాణ

- గ్రీన్ మొబిలిటీ అనేది నినాదం కాదు.. ఇది ఒక సమిష్టి బాధ్యత
- గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్ - 2047 కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య): తెలంగాణ కొత్త ఆశయంతో పురోగమిస్తున్నందున, మా ప్రభుత్వం క్లీన్ మొబిలిటీని కేవలం పర్యావరణ లక్ష్యంగా కాకుండా, ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రత మరియు పట్టణ నివాసయో గ్యతకు ప్రాథమిక స్తంభంగా చూస్తుంది. తెలంగాణ 2047 నాటికి జీరో-ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా ఎదగాలి..

### గ్రీన్ మొబిలిటీ 2047 కోసం విజన్..

మా దీర్ఘకాలిక దృష్టి భారతదేశం యొక్క నికర-జీరో నిబద్ధతలు మరియు తెలంగాణ రైజింగ్ విజన్ 2047తో సమానంగా ఉంటుంది. మేము సురక్షితమైన, స్మార్ట్, డిజిటల్, పారదర్శకమైన మరియు స్థిరత్వ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానించబడిన రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాము. ఇందులో ఆధునికీకరించబడిన మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికతలు మరియు బలమైన పాలన సంస్కరణలు ఉన్నాయి.

### ఎలక్ట్రిక్ వాహనాలకు బలమైన ప్రోత్సాహం

ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడానికి, తెలంగాణ దేశంలో అత్యంత ఉదారమైన EV ప్రోత్సాహక విధానాలలో ఒకదాన్ని ప్రవేశపెట్టింది. +.ా.వీం. నం. 41 (16.11.2024) కింద, మేము డిసెంబర్ 31, 2026 వరకు అన్ని EV లకు రోడ్డు పన్ను మరియు



రిజిస్ట్రేషన్ రుసుమును 100 మినహాయింపు మంజూరు చేసాము. ఇది EV స్వీకరణలో గణనీయమైన పెరుగుదలకు దోహదపడింది. EV వ్యాప్తి 0.60 (డిసెంబర్ 2023) నుండి 1.39 (నవంబర్ 2025)కి పెరిగింది. డిసెంబర్ 2023 మరియు నవంబర్ 2025 మధ్య, రూ. 806.85 కోట్ల విలువైన పన్ను రాయితీలు 1,59,304 EV లకు మద్దతు ఇచ్చాయి. ఈ సంఖ్యలు వేగంగా పెరుగుతున్న

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## తెలంగాణ భవిష్యత్తు కోసం

# రోడ్ మ్యాప్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు.

ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయి.మంచి సానుకూల వాతావరణం ఉంది. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. దేశంలో తెలంగాణ




దాదాపు 2.9 జనాభా కలిగి ఉంది. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5 వాటాను అందిస్తున్నాం.

2047 నాటికి భారతదేశ GDPలో 10 వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది మా లక్ష్యం. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం... ఇలా తెలంగాణను స్పష్టమైన 3 భాగాలుగా విభజించాం. మూడు భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం. ఇందుకోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ నిర్దేశించాం. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (PURE), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (RARE). ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి ప్రస్తావించదలచుకున్నా. గ్వాంగ్‌డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ప్రావిన్స్‌కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారు. తెలంగాణలో కూడా మేము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నాం. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి మేమెంతో ప్రేరణ పొందాం. ఇప్పుడు మేం ఆ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నాం. మా ఈ తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, మాకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ మీఅందరినీ ఆహ్వానించాం. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు... కానీ ఆ విజన్ ను సాధించగలం. ఈ విషయంలో మా టీమ్ కు నేను చెప్పేదొక్కటే.. " కష్టంగా ఉంటే, వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తా. ఇవాళ నేను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నా. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక.. ఇవాళ మీరందరూ మాతో చేరారు. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నాం. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నా. చివరగా... తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ. Come and join the rise"

## తెలంగాణలో ప్రతిపక్షమే లేదు

- 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నాం
- రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు
- గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్: ప్రపంచమంతా గ్లోబల్ సమ్మిట్ వైపు ఆసక్తిగా చూస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైసింగ్ నినాదంతో మంత్రులందరం యూనిటీగా పని చేస్తున్నాం. 2034 వరకు 1ట్రిలియన్ ఎకానమీ,2047 వరకు 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నాం.

ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, కొత్త ఎయిర్పోర్టులు, డ్రైపోర్ట్ నుండి కోస్టల్ ఏరియా కనెక్టివిటీ, సౌత్ ఇండియా స్టేట్స్ కనెక్టివిటీ కారిడార్, గ్రీన్ ఫీల్డ్ హైవేలు లాంటి ప్రణాళికతో వెళ్తున్నాం. మా విజన్ ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు రాబోతున్నాయి. మంచి రోడ్లు ఉంటే..గ్రామీణ తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు వస్తాయి.యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.




రీజినల్ రింగ్ రోడ్డు,రేడియల్ రోడ్లు,భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి బెంగళూరు,చెన్నై గ్రీన్ ఫీల్డ్ రహదారులు,బుల్లెట్ ట్రైన్ కారిడార్లు రాబోతున్నాయి. ఇది రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ చేంజర్ గా నిలవబోతున్నాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్ చేయడమే మా లక్ష్యం.

ప్రతిపక్ష విమర్శలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ... తెలంగాణలో ప్రతిపక్షమే లేదు. తమ కుటుంబంలో ఒక్కొక్కరు పదివేల కోట్లు తిన్నారని కవిత ఆరోపిస్తోంది. కేసీఆర్ క్యాబినెట్ మంత్రులపై కవిత చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలి.

## భవిష్యత్తు కోసం ఎదురుచూడం... నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు.

దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్ గా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం "రేపటి తెలంగాణ"కు మార్గదర్శిగా నిలిచిందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు.

## జీరో-ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారుల విశ్వాసం మరియు పరిశ్రమ ప్రతిస్పందనను సూచిస్తాయి. 30.09.2024న నోటిఫై చేయబడిన మా వాహన స్క్రాపేజ్ పాలసీలో గ్రీన్ టాక్స్ మినహాయింపు, పెండింగ్ జరిమానాల మిన హాయింపు మరియు పాత వాహనాలను స్క్రాప్ చేసిన తర్వాత కొత్త వాహనాలను కొనుగోలు చేసినందుకు పన్ను రాయితీలు ఉన్నాయి.

తెలంగాణలో 3 ఫంక్షనల్ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ (RVSFలు) ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, 2,000 కంటే ఎక్కువ ప్రభుత్వ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (నవంబర్ 2025 వరకు), 2,390 ప్రభుత్వ మరియు 1,097 ప్రైవేట్ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి. ఇది పరిశుభ్రమైన గాలి, సురక్షితమైన రోడ్లు మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది.

### పారదర్శక, సాంకేతికతతో నడిచే పరీక్షా పర్యావరణ వ్యవస్థను నిర్మించడం

మేము 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను (ATS) ఏర్పాటు చేస్తున్నాము.జిల్లాకు ఒకటి మరియు హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో నాలుగు. రూ. 296 కోట్లకు పరిపాలనా అనుమతి ఇవ్వబడింది మరియు దశ-Iలో టెండర్లు జరుగుతున్న 15 స్టేషన్లు ఉన్నాయి. ATS సౌకర్యాలు మాన్యువల్ జోక్యాన్ని తగ్గిస్తాయి. ఫిట్‌నెస్ పరీక్షకు శాస్త్రీయ ఖచ్చితత్వాన్ని తీసుకువస్తాయి. ఉద్గార సమ్మతిని నిర్ధారిస్తాయి మరియు రహదారి భద్రతను మెరుగుపరుస్తాయి.

హైదరాబాద్ వేగంగా విస్తరిస్తోంది మరియు మేము చివరి మైల్ మొబిలిటీని స్థిరమైన పద్ధతిలో పరిష్కరిస్తున్నాము. G.O.Rt 263 (06.06.2025) కింద, ప్రభుత్వం మంజూరు చేసింది. 20,000 ఎలక్ట్రిక్ ఆటోలు. 10,000 CNG ఆటోలు, 10,000 LPG ఆటోలు, 25,000 రెట్రో-ఫిటెడ్ ఎలక్ట్రిక్ ఆటోలు, ఒక్కొక్కరికి ఒక పర్మిట్ మాత్రమే అనుమతించబడుతుంది మరియు ORR పరిమితుల్లోని అన్ని డీజిల్/పెట్రోల్ ఆటో పర్మిట్లు నిలిపివేయబడతాయి.

### ప్రభుత్వం ఒక ప్రారంభ అడాప్టర్

అన్ని ప్రభుత్వ విభాగాలు మరియు రాష్ట్ర కార్పొరేషన్లు తమ విమానాల కోసం ఏటా కనీసం 25 EVలను కొనుగోలు చేయాలని లేదా అద్దెకు తీసుకోవాలని మేము ప్రతిపాదించాము. ఇది మార్కెట్‌కు ఒక ఉదాహరణగా నిలుస్తుంది మరియు తెలంగాణలో OEM వృద్ధికి మద్దతు ఇస్తుంది.

రోడ్డు భద్రత, డిజిటల్ పరివర్తన & ఆవిష్కరణ మేము ఈ దిశగా ముందుకు సాగుతున్నాము. సారథి & వాహన్ ద్వారా డిజిటలైజేషన్. సజావుగా కదలిక కోసం అన్ని రవాణా చెక్-పోస్టుల రద్దు హైవేలు మరియు నగర కారిడార్లలో AI- ఆధారిత అమలు. అధునాతన డ్రైవింగ్ శిక్షణా సంస్థలు మరియు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు. . జీరో-ఎమిషన్ మొబిలిటీ మరియు జీరో-ఫ్యాటాలిటీ రోడ్లు కలిసి ఉండాలి.

గ్రీన్ మొబిలిటీ అనేది నినాదం కాదుఇది ఒక సమిష్టి బాధ్యత మరియు ఆర్థిక అవకాశం. ప్రగతిశీల విధానాలు, డిజిటల్ పాలన, ఆవిష్కరణ మరియు పౌరుల భాగస్వామ్యం ద్వారా 2047 నాటికి భారతదేశాన్ని క్లీన్ మొబిలిటీలో నడిపించాలని తెలంగాణ నిశ్చయించుకుంది. పరిశ్రమ ఆవిష్కర్తలతో కలిసి, మేము పరిశుభ్రమైన, సురక్షితమైన, తెలివైన, సమానమైన మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాము.

## తొలి రోజున చారిత్రాత్మకంగా పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

డిఫెన్స్, ఏవియానిక్స్ తయారీకి అపోల్ మైక్రో సిస్టమ్ లిమిటెడ్ రూ.1,500 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడింది. సోలార్ ఎరోస్పేస్, డిఫెన్స్ రంగంలో మిస్సైల్ భాగాలు, ఏరో ఇంజన్ స్ట్రక్చర్కు రూ. 1,500 కోట్లు, ఎంపీఎల్ లాజిస్టిక్స్ కంపెనీ రూ.700 కోట్లు, టీవీఎస్ ఐఎల్పీ రూ.200 కోట్లు పెట్టుబడులకు ముందుకొచ్చాయి.

రెన్యూసిస్, మిడ్ వెస్ట్, అక్షత్ గ్రీన్ టెక్ ఎలక్ట్రానిక్స్ హైడ్రోజన్ టెక్ విస్తరణకు రూ. 7,000 కోట్లు పెట్టుబడులు పెడుతాయి. డిస్ట్రిబ్యూషన్ హైడ్రో టెక్ రంగంలో సాహీటెక్ ఇండియా రూ. 1,000 కోట్లు. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కృష్ణా పవర్ యుటిలిటీస్ రూ.



5,000 కోట్లు. సిమెంట్ రంగ విస్తరణకు అల్ట్రా బ్రైట్ సిమెంట్స్, రెయిన్ సిమెంట్స్ రూ.2000 కోట్లకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

సీతారాం స్పిన్నర్స్ రూ.3 వేల కోట్లతో టెక్స్ టైల్ యూనిట్ నెలకొల్పనుంది. షోలాపూర్ తెలంగాణ టెక్స్ టైల్ అసోసియేషన్ అండ్ జీనియస్ ఫిల్టర్స్ పవర్ లూమ్ టెక్నికల్ యూనిట్కు రూ. 960 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై దేశీయ, అంతర్జాతీయ విశ్వాసానికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇక్కడ పెట్టే ప్రతి రూపాయి పెట్టుబడి నాణ్యమైన ఉపాధి అవకాశంగా, మౌలిక సదుపాయాలుగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. డీప్‌టెక్ సిటీ నుండి టెక్స్ టైల్ యూనిట్ వరకు అన్ని రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలు, వైవిధ్యమైన పరిశ్రమల స్థాపనకు కంపెనీలు ముందుకు రావటం తెలంగాణ సుస్థిర పరిశ్రమల విధానాన్ని ప్రపంచానికి చాటిచెపుతోంది మంత్రి శ్రీధర్బాబు అన్నారు. ఈ భారీ పెట్టుబడులు తెలంగాణ రైజింగ్ 2047 దిశలో బలమైన పునాదులు వేస్తాయని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. తొలి రోజున ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ రూ.41 వేల కోట్ల ఒప్పందాలు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెందిన టీఎమ్‌టిజీ (ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ (గ్రూప్) సంస్థ హైదరాబాద్‌లో అంతర్జాతీయ మీడియా, స్మార్ట్ టెక్నాలజీ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ప్రతిపాదించింది. ఈ మెగా డిజిటల్ మీడియా హబ్ ఏర్పాటుతో వేలాది మంది ఉద్యోగాలు రానున్నాయి.



ముకేశ్ అంబానీ ఆధ్వర్యంలోని రిలయన్స్ సంస్థ తెలంగాణలో వన్యప్రాణి సంరక్షణ మరియు జంతు సంక్షేమ కేంద్రం "వంతర" ఏర్పాటు చేయనుంది.ఇది ఆసియాలో అతిపెద్ద ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకోనుంది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కు చెందిన సల్మాన్ ఖాన్ వెంచర్స్ ఇండస్ట్రీస్ రూ.10,000 కోట్లతో రాష్ట్రంలో ప్రత్యేక టౌన్‌షిప్, ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్టూడియో నిర్మించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందులో వినోద వసతులు కల్పించనుంది.

ప్రముఖ సంస్థ అథిరత్ హెూల్డింగ్స్ రాష్ట్రంలో 25 కాంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్లు నెలకొల్పనుంది. వీటిని స్థాపించేందుకు రూ. 4,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. రాష్ట్రంలో పర్యావరణహిత ఇంధన ఉత్పత్తి, గ్రామీణ ఉపాధి పెంపునకు ఇవి కీలకంగా మారనున్నాయి. అపోలో గ్రూప్ హైదరాబాద్‌లో అత్యాధునిక విశ్వవిద్యాలయం, వైద్య విద్య మరియు పరిశోధనా కేంద్రం నిర్మాణానికి రూ. 800 కోట్లు పెట్టనుంది. ఇది భవిష్యత్తు ఆరోగ్య విద్యా రంగానికి కొత్త దిశను చూపనుంది.

అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్స్ సంస్థ సూపర్‌క్రాస్ ఇండియా తెలంగాణలో ప్రపంచ స్థాయి రేసింగ్ ట్రాక్ మరియు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఇది స్పోర్ట్స్ టూరిజం అభివృద్ధికి దోహదం చేయనుంది. యూనివర్సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఆధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో రాష్ట్రంలో యువతకు అంతర్జాతీయ విద్యా అవకాశాలు లభిస్తాయి.

## ఫ్యూచర్ సిటీ చట్ట ప్రకారం చెల్లదు

- కోర్టులో ఫార్మా సిటీని కొనసాగిస్తున్నాం అని అఫిడవిట్ ఇచ్చారు
- యాచారం మండలంలో నాలుగు గ్రామాల్లో మేడిపల్లి, నానాక్నగర్, తాటిపర్తి, కురమిద్దలో తీసుకున్న భూములని స్వాదీనపర్చుకోకూడదని హై కోర్టు నుంచి స్టేలు ఉన్నాయి
- ప్రపంచ దేశాల అధినేతలు, పారిశ్రామిక సంస్థలని నమ్మించటం ప్రభుత్వం చేస్తున్న మోసం
- వీళ్ళని నమ్మి మీరు ఇక్కడ పెట్టుబడులు పెడితే మీరు కూడా మోస పోతారు.
- ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ



హైదరాబాద్,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య): రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మి ఇక్కడ పెట్టుబడులు పెడితే మోసపోతారని ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్‌కు వచ్చిన ప్రపంచదేశాల అధినేతలు, పారిశ్రామికవేత్తలను ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ హెచ్చరించింది. అసలు చట్టపరంగా ఫ్యూచర్ సిటీ చెల్లదన స్పష్టం చేసింది. ఆ మేరకు ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ విడుదల చేసిన ప్రకటన పూర్తి పాఠమిది.

నేడు, రేపు మీర?ంపేట లో జరుగుతున్న ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్ లో ఫ్యూచర్ సిటీ విషన్ డాకుమెంట్ విడుదల చేస్తున్నారని పత్రికలలో వార్తలు వచ్చాయి. రేవంత్ రెడ్డి , ఆయన కాబినెట్ లో ఉన్న మంత్రులు యాచారం మండలం రైతులకి ఫార్మ సిటీ రద్దు చేస్తామని, మాట ఇచ్చి, మేనిఫెస్టో లో పెట్టి ఫార్మా సిటీ రద్దు చేయలేదు. ఒక పక్క ఇక్కడ ఫ్యూచర్ సిటీ కడతాం అంటూ, కోర్టులో మాత్రం మేము ఫార్మా సిటీ ని కొనసాగిస్తున్నాం అని అఫిడవిట్ ఇచ్చారు. ఎలక్షన్ ముందు రైతుల భూములు కాపాడుతాం అని మాట ఇచ్చి ఇప్పుడు రైతులని మీ భూములు ఇయ్యాల్సిందే అని బెదిరిస్తున్నారు.

చట్ట ప్రకారం ఇక్కడ వేరే ప్రాజెక్ట్ కట్టాలంటే ఇప్పుడు ఉన్న భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చెయ్యాలి. మళ్ళీ ప్రతీ గ్రామంలో కొత్త ప్రాజెక్ట్ రిపోర్టు తెలుగులో ఇచ్చి, ప్రజా అభిప్రాయ సేకరణ చేయాలి. మళ్ళీ కొత్త పర్యావరణ అనుమతులు తెచ్చుకోవాలి. ఇవేవి చెయ్యకుండా ఫార్మా సిటీ కోసం సేకరించిన భూముల్లో మేము ఫ్యూచర్ సిటీ కడతాం అంటే అది చట్ట ప్రకారం చెల్లదు. అంతే కాదు, యాచారం మండలంలో నాలుగు గ్రామాల్లో మేడిపల్లి, నానాక్నగర్, తాటిపర్తి, కురమిద్ద లో తీసుకున్న భూములని స్వాదీనపర్చుకోకూడదని గౌరవ హై కోర్టు నుంచి స్టేలు ఉన్నాయి.

కాబట్టి ఈ భూములని చూపించి ఇక్కడ మేము ఫ్యూచర్ సిటీ కడతాం అని ప్రపంచ దేశాల అధినేతలకి, పారిశ్రామిక సంస్థలని నమ్మించటం ప్రభుత్వం చేస్తున్న మోసం. మేము ఇక్కడ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొంటున్న అతిధులకి తెలియచేసేది: ఈ ప్రభుత్వం మాట ఇచ్చి మమల్ని మోసం చేసి, ఈ రోజు "ప్రజా పాలన" చేస్తున్నాం అని మీ తో ప్రగల్భాలు పలుకుతున్నారు. వీళ్ళని నమ్మి మీరు ఇక్కడ పెట్టుబడులు పెడితే మీరు కూడా మోస పోతారు.

## ఇండిగో వ్యవహారంలో సమర్థంగా రామ్మోహన్ పనితీరు

### ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం చేరవేత

### పరిస్థితిన సమర్థంగా నిర్వహించారన్న ప్రధాని మోడీ అభినందన

న్యూఢిల్లీ, (వార్తా వేదిక సూర్య): ఇండిగో వ్యవహారంలో ప్రయాణికులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ప్రధాని మోదీ కితాబిచ్చారు. శాఖాపరంగా సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. విమర్శలు పట్టించుకోకుండా ముందుకెళ్లాలని సూచించారు. ఇండిగో వ్యవహారంపై మంత్రి రామ్మోహన్‌నాయుడు.. ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం పంపినట్లు తెలిసింది.ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను నవంబర్ 1 నుంచి అమలు చేస్తున్నట్లు డీజీసీఏకు, పౌరవిమానయాన శాఖకు ఇండిగో సమాచారం ఇచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 1 వరకు కార్యకలాపాలన్నీ సజావుగానే ఉన్నాయని, డిసెంబర్ 3 నుంచి సమస్యలు వచ్చాయని అన్నారు. ఇది పూర్తిగా యాజమాన్య తప్పిదమేనని, కచ్చితంగా ఆ సంస్థపై చర్యలు ఉంటాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇండిగో వద్ద 2260 మంది పైలట్లు ఉన్నారని అధికారులు చెబుతున్నారు. షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ గడువు కోరారని, ఆయన నుంచి సమాధానం వచ్చాక తదుపరి చర్యలు మొదలవుతాయని అధికారులు అంటున్నారు. ఇండిగో విమానాల వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం రాజ్యసభలో వివరణ ఇచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇండిగో వ్యవహారంలో రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంపై ప్రధాని మోదీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇండిగో అంశంలో ప్రయాణికులకు మేలు జరిగేలా.. సమయస్ఫూర్తితో చర్యలు తీసుకున్నారంటూ మంత్రి రామ్మోహన్ నాయుడిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఈ వ్యవహారం లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వైపు నుంచి ఎలాంటి లోటు పాట్లు లేకుండా.. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామోహ్మన్ నాయుడితో ప్రధాని మోదీ పేర్కొన్నట్లు సమాచారం.



ఇది పూర్తిగా ఇండిగో యాజమాన్య వైఫల్యమని.. కానీ కొంత మంది తెలిసీ తెలియక చేస్తున్న విమర్శలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అలాగే హోంమంత్రి అమిత్ షా సైతం ఫోన్ చేసి పరిస్థితి ఆరా తీసినట్లు తెలుస్తోంది.ఒకేసారి విమాన కార్యకలాపాల్లో సమస్య వచ్చిందని... ఇది పూర్తిగా యాజమాన్య తప్పిదమని నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. అదీకాక ఈ సమస్య ఉత్పన్నమైనప్పుడు ఇండిగో యాజమాన్యంలోని పలువురు కీలక వ్యక్తులు విదేశాల్లో ఉన్నారని అధికార వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి.

ప్రయాణీకులకు చుక్కలు చూపించిన ఇండిగోపై తప్పకుండా చర్యలు ఉంటాయని.. అయితే అంతకుముందు తీసుకోవాల్సిన అంశాలపై పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి వరకు సాధారణంగానే ఉన్న వ్యవస్థ... ఒక్కసారిగా కుప్పకూలడానికి గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించాయి. ఇండిగో సంస్థలోనే అత్యధికంగా 2,260 మంది పైలెట్లు ఉన్నారని చెప్పాయి. దేశంలో పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఇండిగో ఎయిర్ బస్ నుంచి 100 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చిందని అధికార వర్గాలు వివరించాయి. ఎయిర్ ఇండియా 500, ఆకాశ 100, స్పైస్ జెట్ 50 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చాయని తెలిపాయి.

## నిర్వహణ లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

(మొదటి పేజీ తరువాయి)

కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్-ఎస్ సిస్టమ్ కారణం కాదు.

డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.






## నిరుపేద కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత

**మోత్కూరు, డిసెంబర్ 08 (వార్తావేదిక సూర్య):** మండలంలోని సధర్శాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన మునుకుంట్ల బుచ్చమ్మ ఆకాల మృతి చెందారు. ఆమె ఆకాల మృతి పట్ల వర్రె రాఘవులు (వి.ఆర్) ఫౌండేషన్ కన్వీనర్ వర్రె హరి ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, వి.ఆర్. ఫౌండేషన్ పక్షాన 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లగ్గాని మల్లేష్, దొండ బుజ్జి లింగం లగ్గాని రమేష్ సుంకరి సోమయ్య, ఆకుల సైదులు, స్వామి, తీగల సైదులు, దొండ శ్రీశైలం, గొలుసుల ప్రభాకర్, పర్రెపాటి యాదయ్య, చింత శ్రీను, గొలుసుల రమేష్ మంటి పెళ్లి సోమయ్య, దొండ యాదయ్య, పర్రెపాటి రామ నర్సయ్య , దొండ అంజయ్య పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులచే ప్రతిజ్ఞ...

**మోత్కూరు, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):**
విద్యార్థులు చెడు మార్గంలోకి వెళ్లకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విధంగానే ముందుకు సాగాలని మోత్కూరు సి.ఐ. సి.వెంకటేశ్వర్లు, అన్నారు.



సోమవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై, విద్యార్థులు చెడు మార్గంలోకి వెళ్లకుండా పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొంపల్లి సతీష్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శబరికి బయలు దేరిన
## అయ్యప్పస్వామి మాలదారులు

**మోత్కూరు, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన అయ్యప్పస్వామి మాలదారులు సోమవారం శబరిమలకు బయలుదేరి వెళ్ళారు.. శబరి కి వెళ్లే ముందు స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో



ప్రత్యేక పడి పూజ జరిపి ఇరుముడులు కట్టుకొని శబరికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గురుస్వామి ఎం.ప్రదీప్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శబరికి వెళ్లిన వారిలో స్థానిక అయ్యప్ప మాల దారులు అవిశెట్టి విక్రమ్, సైదులు, గణేష్ ఉన్నారు.

## దుర్గా నగర్ చౌరస్తాలో
## అయ్యప్ప భక్తుడు స్వామి దీపక్‌పై దాడి


### మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):**
మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో దుర్గా నగర్ చౌరస్తా పరిధిలో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వామి దీపక్ పై ఒక వావర్ స్వామి దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది.




ఘటన వెంటనే స్థానికంగా ఆందోళనకు దారి తీసింది. స్వామి దీపక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైలార్ దేవ్పల్లి పీఎస్ అధికారులు వెంటనే స్పందించి కేసు నమోదు (ఎఫ్ ఆర్ ఐ) నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు దాడికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ విచారణ కొనసాగిస్తున్నారు పోలీసులు తెలిపారు దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ఈ ఘటనపై స్థానిక భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచినప్పుడే
# సంక్షేమ ఫలాలు మరింత ప్రజలకు అందుతాయి...

### బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రోత్నక్ ప్రమోద్ కుమార్

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):**
భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డ్ సభ్యులు గెలవాలని సర్పంచ్ అభ్యర్థి ఎల్లాముల శాలిని జంగయ్య యాదవ్‌ని, వార్డు సభ్యులను గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీల తోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయి. ఉచిత బస్సు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టబడుతుందని ఆయన గుర్తు చేశారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు వార్డు సభ్యులు గెలిచినప్పుడే గ్రామం మరింత అభివృద్ధి జరుగుతుందని మన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోగలుగుతామని తెలిపారు.

ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రభుత్వం మరింత దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసింహ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పిట్టల బాలరాజ్ ఒడిచర్ల కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

ఎల్లముల జంగయ్య యాదవ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పట్ట బాలకృష్ణ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ అభ్యర్థులు వెంకటేశం, కొండాపురం రామచంద్రయ్య, జిట్ట కొండల్, జిట్ట వెంకట్ రెడ్డి, బబ్బూరి ఇందిర, ఎల్లంల శిరీష, ఐత రాజు సావిత్రమ్మ నాయకులు సురుపంగ నర్సింహా, సురుపంగ జంగయ్య బబ్బూరి వెంకటేశం. బండి మహేష్ మరి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## సీసీ కెమెరాలను చూసి భయపడుతున్నాం
## కానీ మనం చేసే తప్పులు భగవంతుడు చూస్తున్నాడు అని బయపడ్తలేము

**చౌటుప్పల్, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):**
శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కమిశెట్టి చంద్రశేఖర్-శ్రీదేవి దంపతులు కుమారుడు మణిచరణ్ మరియు చిన్న కుమారుడు రామ్ శంకర్ జన్మదినోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేసినారు ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు.. భగవంతుడు ప్రతి అణువు అణువులో ఉన్నాడు మనం దైవ మహిమ గ్రహించలేకపోతున్నాము. మానవులు కలియుగంలో సీసీ కెమెరాలను చూసి భయపడుతున్నారు కానీ భగవంతుడు ఉన్నాడు మనము చేసే తప్పులకు దేవుడు శిక్ష విధిస్తాడు అని గ్రహించలేకపోతున్నాము ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని కోరుకున్నారు

ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి అంతటి రాము గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్,బోరేం రాజశేఖర్ రెడ్డి,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,గుండెబోయిన అయిలేయ్య,పెంబర్ల గణేష్,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలగొని లక్ష్మణ్ గౌడ్,జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,కేతారాజు మహేష్, SRC తెజేశ్వర్,కళ్లెం కృష్ణ,జోగేరందర్,నారెందర్ నాయక్, చామకూరి వివేక్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తమ అమూల్యమైన ఓటుతో
# అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### - రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, పిల్లోని గూడా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి కల్పన రవీందర్‌కు మద్దతుగా బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నాయకులతో కలిసి పాల్గొన్నారు. గ్రామ ప్రజలను ఆశీర్వదించి, తమ అమూల్యమైన ఓటుతో అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో గ్రామ అభివృద్ధిని మరింతగా వేగవంతం చేస్తామని తెలియజేశారు. గ్రామ పురోభివృద్ధి కోసం బిజెపి మద్దతు ఇస్తున్న అభ్యర్థిని భారీ మెజారిటీతో విజయవంతం చేయాలని నాయకులు గ్రామస్థులను కోరారు.





## యూనివర్సిటీల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గింపును ఖండిస్తూ..
# విద్యార్థి సంఘాల నల్ల కండువా-కొవ్వొత్తుల ర్యాలీ

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ, హార్టికల్చర్, వెటర్నరీ యూనివర్సిటీలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, విద్యార్థులు-ఉద్యోగులు-బోధనా మరియు అబోధనా సిబ్బంది కలిసి నేడు రాజేంద్రనగర్‌లో నల్ల కండువాలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేతృత్వం వహించారు. బీసీ సమాజం కోసం 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఆత్మబలిదానం చేసిన సాయి ఈశ్వర చారి స్మరణార్థం ఈ ర్యాలీని నిర్వహించినట్లు వారు తెలిపారు.

తెలంగాణలోని 12,735 గ్రామ పంచాయతీల్లో కేవలం 2,176 బీసీ రిజర్వేషన్లు మాత్రమే కల్పించడం తీవ్రమైన అన్యాయం. ప్రభుత్వం వెంటనే జీవో 46ను రద్దు చేయాలి. స్వతంత్ర భారతదేశంలో 79 ఏళ్లుగా బీసీలపై కొనసాగుతున్న అన్యాయం ఇప్పటికీ ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి. రాజ్యాంగ సవరణ చేయాలి, ఆ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలి. అంటూ అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు,



టీచింగ్-నాన్ టీచింగ్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలపై తమ ఆందోళన వ్యక్తం చేశారు.

# పల్లెల్లో ఆసక్తికరంగా రాజకీయం..

## వలస ఓటర్లపై అభ్యర్థుల దృష్టి...

**మోత్కూరు,డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ వలస ఓటర్లపై అభ్యర్థులు దృష్టి సారించారు. గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లపై ఆయా పార్టీల అభ్యర్థులు కన్నేశారు.

గ్రామాల్లో ఉంటున్న వారితోపాటు వలస వెళ్లిన వారి ఓట్లు కూడా కీలకంగా మారనున్నాయి. ఈ క్రమంలో వారిని ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నామినేషన్ల పర్వం ముగిసిన క్రమంలో సర్పంచ్, వార్డు అభ్యర్థులు సైతం వలస ఓటర్లపై దృష్టి పెట్టారు. తమ గ్రామంలోని ఓటర్లు ఏయే ప్రాంతాలల్లో ఉంటున్నారన్న దానిపై ఆరాతీసి వారి ఫోన్ నంబర్లను సేకరించే పనిలో పడ్డారు.




### వలస ఓటర్లే కీలకం..

గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుల ఎన్నికల్లో చాలా సందర్భాలలో వలస వెళ్లిన వారి ఓట్లే కీలకంగా మారతాయి. జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వలస వెళ్తుంటారు. ప్రధానంగా హైదరాబాద్ లోని ఉప్పల్, జగద్గిరిగుట్ట, నాగోల్, చింతల్, బాలానగర్, హెచ్ . ఎం.టి. నాచారం, ఈ.సీ ఐ.ఎల్ తార్నాక, రామంతపూర్,, గోల్నాక, అంబర్ పేట్, మేడిపల్లి తదితర ప్రాంతాలకు వలస వెళ్లారు. వీటితో పాటు బొంబాయి, గుజరాత్, , సూరత్ వంటి ఇతర రాష్ట్రాల్లోనూ ఉంటారు. చాలా మంది ఎంత దూరం వలస వెళ్లినప్పటికీ గ్రామ పంచాయతీ ఎన్నికల సమయానికి ఓటు వేసేందుకు కచ్చితంగా వస్తుంటారు ఇప్పటికీ గ్రామాలల్లో ఓటు వేయడంపై చాలా మంది నిబద్ధతతో ఉంటారు. 'ఓటు వేయని వ్యక్తి మరణించిన వ్యక్తితో సమానం' అన్న భావన గ్రామీణులల్లో ఎక్కువగా ఉంటుందని చెప్పొచ్చు. ఈ వలస ఓట్లు ఈ నెల 11,14,17 తేదీలలో జరిగే స్థానిక ఎన్నికలలో ఏ పార్టీ పై ప్రభావం చూపునో.. అనేది తేలాలంటే డిసెంబర్ 17 వరకు ఆగవాల్సిందే....

# సత్యనారాయణ గెలుపు ఖాయం- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం),డిసెంబర్ 08 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ గెలుపు కోసం భారీ ర్యాలీ నడుమ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ భారీ జనం చూస్తుంటే సత్యనారాయణ గెలుపు ఖాయం అనిపిస్తుంది కానీ భారీ మెజారిటీతో పోతిరెడ్డిపల్లిలో ఎప్పుడు రాని మెజారిటీతో గెలవాలని,అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు,సీసీ రోడ్ల మరమ్మతులు ,ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం, రేషన్ కార్డు లు,ఉచిత విద్యుత్, ఫ్రీ బస్ వంటి పథకాలు అమలు చేసి చూపించాం మీ అభ్యర్థి సత్యనారాయణ కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలని, గెలిపిస్తే మీ గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు





చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ఆత్మకూరు (ఎం),డిసెంబర్ 08 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గెలుపుకోసం భారీ ర్యాలీ నడుమ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ భారీ జనం చూస్తుంటే స్రవంతి గెలుపు ఖాయం అనిపిస్తుంది కానీ భారీ మెజారిటీతో పల్లెపహాడ్‌లో ఎప్పుడు రాని

- స్రవంతి హరిబాబు గెలుపు ఖాయం
- కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలి
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మెజారిటీ తో గెలవాలని,అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు,సీసీ రోడ్ల మరమ్మతులు ,ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం, రేషన్ కార్డు లు,ఉచిత విద్యుత్, ఫ్రీ బస్ వంటి పథకాలు అమలు చేసి చూపించాం అధికారంలో ఉన్నాము కాబట్టి మీ అభ్యర్థి స్రవంతి ని కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించాలని, గెలిపిస్తే మీ గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# పుప్పాలగూడలో లిట్టెల్ కడల్స్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన డాక్టర్ నితిన్ చావ్లా

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** మణికొండ పరిధిలోని పుప్పాలగూడ బాలాజీ నగర్ ఉన్న లిట్టెల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా పిల్లల అభ్యాసం ఆగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఇంటరాక్టివ్ ఆన్లైన్ క్లాసులు ప్రారంభించిన ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందింది అని స్కూల్ ప్రిన్సిపాల్ హర్షిత సక్సేనా తెలిపారు. స్కూల్లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థుల కోసం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సంప్రదాయ విలువలను ప్రతిబింబించే విధంగా సూర్య నమస్కారం, యోగా, సేవ్ వాటర్, రైతు పంటలు, రన్నింగ్, లెమన్ స్పూన్ వంటి అనేక క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిమ్స్ హాస్పిటల్స్కు చెందిన డాక్టర్ నితిన్ చావ్లా హాజరై, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో విజేతలకు బహుమతులు, మెడల్స్, సర్టిఫికేట్లు అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపాల్ హర్షిత సక్సేనా సంతోషం వ్యక్తం చేశారు.









## గ్రామాభివృద్ధికి పాటుపడుతా..

# ఆశీర్వదించండి...

**- దండు మల్కాపురం కాంగ్రెస్ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు యాదవ్**


**చౌటుప్పల్, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈడ్దుల మస్తాన్ బాబు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం దండు మల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన మస్తాన్ బాబు యాదవ్, మాట్లాడుతూ.. గ్రామంలో దళిత, బిసి, వెనుకబడిన తరగ తుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుంద న్నారు.ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా



మిగిలిపోయారని వారికి స్థానిక పరిశ్రమలలో ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్స హించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతా లకు అతీతంగా గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శివాలయానికి రూ.25,116/- విరాళం

**కోరుట్ల, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి స్థానిక




వాస్తవ్యులు, గురుస్వామి శ్రీ వెంకట్ రెడ్డి రమేష్-గౌరిలి దంపతులు తమ 18వ దీక్షా పడిపూజ సందర్భంగా రూ.25,116/-లు విరాళం సమర్పించారు.

# కానుగంటి ఐలయ్య 15వ వర్ధంతి

**మోటకొండూరు, డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన ఒగ్గు జానపద





కళాకారుడు కానుగంటి ఐలయ్య 15 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

**యాదాద్రి భువనగిరి:** యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

**నల్లగొండ :** చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183




# ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

**నల్లగొండ,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలనీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని ,పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ స్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమ బద్ధంగా, శాస్త్రీయ పద్ధతుల్లో ఉండాలన్నారు.

పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ ,స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గ దర్శకాలు ఇవ్వాలన్నారు. రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు .పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని, ప్రవేశ నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాలు ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు. అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ వసతులు ,వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

జడ్పీ సీఈఓ శ్రీనివడా రావు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటయ్య,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, శాలిగౌరారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# హెూం గార్డ్ సిబ్బంది సమస్యలపై దర్బార్..


## హెూం గార్డ్ ఆఫీసర్స్ సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి : జిల్లా ఎస్పి

**నల్లగొండ,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):**

జిల్లా పోలీస్ శాఖలో అంతర్భాగమైన హెూంగార్డ్ సిబ్బంది పోలీసులతో సమానంగా శాంతి భద్రతల పరిరక్షణలో అనునిత్యం కష్టపడుతూ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూన్నారని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డు సిబ్బందికి ఏర్పాటు చేసిన దర్బార్లో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని మాట్లాడుతూ.. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హెూంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో భాగమై శాంతి భద్రతల పరిరక్షణ,ట్రాఫిక్ నియంత్రణ, నేర సంబంధిత విధుల నిర్వహణ వీరి పాత్ర ప్రశంసనీయం అని అన్నారు. హెూంగార్డ్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వేతనాన్ని 921 నుండి 1000కి, అలాగే పరేడ్ అలవెన్స్‌ను 100 నుండి 200కి పెంచడం, యూనిఫామ్ అలవెన్స్ 7500 రూపాయలు,విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా లాంటి సంక్షేమాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో, అంకిత భావంతో, బాధ్యతా




యుతంగా నిర్వర్తించాలని అన్నారు. అలాగే ఆరోగ్యం పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూయించాలని తెలిపారు. హెూంగార్డ్ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి



ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్బి డిఎస్పి మల్లారెడ్డి,ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు,ఎస్బిసిఐ రాము,హెూంగార్డ్ ఆర్.ఐ శ్రీను, అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, యం.టి ఆర్.ఐ సూరపు నాయుడు, ఆర్.ఎస్ ఐ శ్రావణి,హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

**నల్లగొండ,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):**

గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఆర్సి కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. సోమవారం ఆమె కేతేపల్లి మండల కేంద్రంలోని డి పాల్ పాఠశాల లో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ సామాగ్రిని, పోలింగ్ బాక్సులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతతో నిర్వర్తించాల్సిన ప్రక్రియ అని, పోలింగ్ సిబ్బందికి కావాల్సిన సామాగ్రిని సరైన సమయానికి, సరైన ప్రోటోకాల్ ప్రకారం అందించాలని, ప్రతి కిట్ ను చెక్ లిస్ట్ తో సరిపోల్చి చూసుకొని పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ సమయంలో సైతం ఇదే విధంగా అన్ని క్షున్నంగా పరిశీలించి తీసుకోవాలని, రికార్డింగ్, ధ్రువీకరణ పనులు కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే సెంటర్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు



భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, త్రాగునీరు, ర్యాంపులు, వీల్ చైర్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు. జడ్పీ సీఈవో శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య,



నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, కేతపల్లి తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి .శ్రీనివాసులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా పాస్టర్ అసోసియేషన్ క్రిస్మస్ వేడుకలు

**నల్లగొండ,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు సోమవారం హైదరాబాద్ రోడ్ లోని న్యూ లైఫ్ ఆగపే చర్చిలో రెవరెండ్ కన్నా డేవిడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను పురస్కరించి బిషప్ సమర్పణ కుమార్ వాక్య సందేశం అందించారు.

క్రిస్టమస్ యావత్ ప్రపంచ దేశాలు జరుపుకునే పండుగ అని సర్వలోక పాప పరిహార్థమై యేసు ప్రభువు లోకరక్షకుడిగా వచ్చారని బైబిల్ బోధిస్తూనాది అని చెప్పారు నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ పాస్టర్లు వారి కుటుంబాలుగా కూడుకుని క్రిస్టమస్ సంబరాలు జరుపుకున్నారు, చిన్నపిల్లలు నృత్యాలు పెద్దలు స్కిట్స్



వేసారు.పాస్టర్ల కుటుంబ సభ్యులు కలుసుకొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

అనంతరం పాటలు పాడుతూ క్రోవతులు వెలిగించి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ సుధీర్ కుమార్, రెవరెండ్ కన్నా డేవిడ్, రేవరేండ్ కట్ట మోజెస్, రేవు ప్రసాద్, జాన్ శాస్త్రి, రెవరెండ్ లాజరస్, జి సాల్మన్, ఐజాక్ రాము, బిషప్ ఝాన్సీ రాణి, జయ చందర్, దీవెన, ప్రసన్న, రూతు, కృప తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల మండల కేంద్రాన్ని అభివృద్ధి చెసే బాధ్యత నాది

**- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**గట్టుప్పల, డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రం లో కాంగ్రెస్ సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కొత్త మండల కేంద్రన్నీ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సర్పంచ్ గెలిపించాల్సిన బాధ్యత మీది గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే తెలిపారు. మునుగోడు నియోజకవర్గాన్నీ అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు.సమావేశంలో దండు యాదగిరి రెడ్డి సర్పంచ్ అభ్యర్థి నామని జగన్నాధం, మాజీ సర్పంచ్



లు విరమల్లా శ్రీషేలం, కంచుకట్ల సంపత్,దోర్నాల ఆంజయ్య భరద్వాజ్,సింగం వెంకటేశం,నారాయణ సామల యాదయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.




# ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని నీలం నరేందర్ విస్తృత ప్రచారం

**వలిగొండ,డిసెంబర్ 8(వార్త వేదిక సూర్య):** ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకుడిగా గోపరాజు పల్లి గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నీలం నరేందర్ తెలిపారు. సోమవారం నాడు ఉదయం 6వ వార్డు,7వ వార్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఒకసారి తనకు సర్పంచ్‌గా అవకాశము కల్పించాలని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని, ప్రజలను ఓటు అభ్యర్థించారు.



# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్‌కు మద్దతు తెలిపిన బీసీ సంఘం

**వలిగొండ, డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ కు బీసీ సంఘాల నాయకుడు సాయిని యాదగిరి సంఘం తరఫున సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బిడ్డగా రమేష్




ను గెలిపించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ మాట్లాడుతూ బీసీ సంఘం మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి వలిగొండ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# యువతకు అవకాశం ఇవ్వండి అవినీతి అంతం అభివృద్ధి లక్ష్యం

**బడుగు బలహీనవర్గాల అభ్యర్థి మంటిపల్లి మాణిమల శ్రీశైలం యాదవ్**

**నాంపల్లి, డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వలని బడుగు బలహీన వర్గాలు బలపరిచిన అభ్యర్థి మంటిపల్లి మాణిమల శ్రీశైలం గార్లు అన్నారు.ఈరోజు గ్రామంలో ఇంటిఇంటికి



ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రతి ఇంటి మహిళలు యువకులు బ్రహ్మరథం పలుకుతున్నారని తెలిపారు.విజయం దిశగా గ్రామ ప్రజలు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో యువకులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నకిరేకంటి సుదర్శన్ దంపతులు

**రామన్నపేట,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):**

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నకిరేకంటి సుదర్శన్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి గరికె సత్యనారాయణ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్,



మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# చాయ్ షాట్స్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ లాంచింగ్

తెలుగు డిజిటల్ ఎంటర్టైన్‌మెంట్‌కి పదేళ్లుగా కొత్త దారులు చూపిస్తున్నచాయ్ బిస్కెట్, దేశంలోని తొలి రీజినల్ షార్ట్ సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారం 'చాయ్ షాట్స్' ను గ్రాండ్ గా లాంచ్ చేసింది. స్మార్ట్‌ఫోన్ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "థర్డ్ స్క్రీన్ ప్లాట్‌ఫార్మ్" లో 2 నిమిషాలకు లోపు ఉండే ప్రీమియం, వెర్టికల్, స్క్రిప్టెడ్ ఎపిసోడ్లు ఉంటాయి. ఈ సందర్భంగా హీరో, ప్రొడ్యూసర్ రానా దగ్గుపాటి మాట్లాడుతూ.. ఓటిటిలు లేనప్పుడు, అమితాబచ్చన్ తప్పితే మిగతా స్టార్స్ ఎవరూ కూడా టీవీలోకి రానప్పుడు, తెలుగు వాళ్లకి థియేటర్ తర్వాత జెమినీ టీవీ ఒక్కటే ఉన్నప్పుడు.. ఆ సమయంలో శరత్ అనురాగ్‌ని నేను కలిశాను. వీళ్లకున్న కల్చర్, ఆటిట్యూడ్, క్రియేటివ్ పర్స్పెక్టివ్ అద్భుతం. మేము కలిసి టీవీ షోలు, స్టేజి ఈవెంట్స్, మూవీ మార్కెటింగ్ ఎలా ఎన్నో చేశాం. నా ప్రతి జర్నీలో వాళ్ళు ఉన్నారు. చాయ్ షాట్స్.. కంటెంట్ క్రియేటర్స్ చేతిలో ఒక ఎక్స్ట్రీమ్ పవర్. ప్రస్తుతం 200 మంది క్రియేటర్స్ కి ఇది ఎంపార్ చేసింది. ఈరోజుల్లో ఆడియన్స్ ప్రతి దాన్ని బింజ్ వాచ్ చేస్తున్నారు. శరత్ అనురాగ్ ఆలోచనలు ఇన్నోవేటివ్ గా క్రియేటివ్ గా ఉంటాయి. వాళ్ళు తెలుగు యంగ్ ఆడియన్స్ ని అద్భుతంగా అర్థం చేసుకున్నారు. వాళ్ల జర్నీలో నేను ఒక చిన్న పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ జర్నీలో వాళ్ళకి ఏది కావాలన్నా నేను చేస్తాను. ఈ ఐడియా ని సపోర్ట్ చేస్తూ ఇందులో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్స్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఇందులో ఉన్న కంటెంట్ సినిమాలాగే పాపులర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఇంత అద్భుతమైన ఈవెంట్ చేసిన శరత్ అనురాగ్ కి కంగ్రాజులేషన్స్. అని అన్నారు.

మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ.. చాయ్ షాట్స్ లాంచ్.. మైత్రి మూవీ మేకర్స్ లాంచ్ లాగే ఫీల్ అవుతున్నాను. ఎందుకంటే మా రెండు సంస్థలు ఒకేసారి మొదలయ్యాయి. వాళ్ళ అచీవ్మెంట్స్ నాకు చాలా ఆనందాన్ని ఇచ్చాయి అన్నారు.

చాయ్ బిస్కెట్ శరత్ మాట్లాడుతూ.. టెన్ ఇయర్స్.. 2 బిలియన్ వ్యూస్, అద్భుతమైన స్టోరీస్, టాలెంట్.. ఇదొక గొప్ప ప్రయాణం. మా లైఫ్ లో నెక్స్ట్ చాప్టర్ మొదలు పెడుతున్నాం. షార్ట్ సిరీస్ ఓటిటి ప్లాట్ఫామ్ ని లాంచ్ చేస్తున్నాం. పూర్వకాలం మనం మనమందరం ఎంటర్టైన్మెంట్ కోసం రాత్రుళ్ళు చలిమంట దగ్గర కూర్చుని కథలు చెప్పుకునే వాళ్ళం. ప్రస్తుత రోజుల్లో ఆ ఎంటర్టైన్మెంట్ ని మూడు స్క్రీన్స్ రిప్లేస్ చేశాయి. బిగ్ స్క్రీన్, టీవీ, మొబైల్ స్క్రీన్. రోజులో దాదాపుగా ఆరు గంటలు మనం మొబైల్ ని యూస్ చేస్తున్నామని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచమంతా మొబైల్ కోసం చేసిన వర్టికల్ షాట్స్ కంటెంట్స్ ని ఎంకరేజ్ చేస్తుంది. కానీ భారతదేశం కింగ్ ఆఫ్ స్టోరీ టెల్లర్స్. నేను అనురాగ్, కృష్ణ సాయి, చాయ్ బిస్కెట్ టీ, కొంతమంది ఫ్రెండ్స్ కలిసి షార్ట్ సిరీస్ ఓ టి టి ప్లాట్ఫామ్ లాంచ్ చేస్తున్నాం.ఇండియాలో దీంతో ఒక కొత్త ఎరా మొదలు కాబోతుంది. అది హైదరాబాద్ నుంచే స్టార్ట్ కావడం ఆనందంగా వున్నారు.







# హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం

- మోదీ తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం
- గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 8 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయి. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శ కత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంత మైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోంది. హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది.ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల కీలక సహకారంతోనే ఈ కల సాకారమవుతుంది. పరిశ్రమలను, స్టార్టప్స్‌ను, టాలెంట్‌ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విష యంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుంది. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది.

2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు.

'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి.

ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోంది.

2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది.

రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ప్లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉంది.



వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాను.

# అదరహో!

## హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" దృశ్యాలు














వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## నేటి నుంచే భారత్, దక్షిణాఫ్రికా

# టీ20 సిరీస్



**తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి**

**శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా రీఎంట్రీ..**

**కుల్దీప్ యాదవ్‌పై వేటు పడే అవకాశం**




**దక్షిణాఫ్రికా టీమ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసుకోగా వన్డే సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఇక 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ మంగళవారం, డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందునలో ఎవరు విన్ అవుతారోనని క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.**

దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ గాయపడ్డాడు. కేవలం మూడు బంతులు మాత్రమే ఎదుర్కొన్న గిల్ కి మెడ పట్టేయడంతో.. అతడు మైదానాన్ని వీడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో గిల్ బ్యాటింగ్‌కు దిగలేదు. ఈ క్రమంలో రెండో టెస్టుతో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు. అయితే ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో టీ20 సిరీస్‌కు ఎంపిక అయ్యాడు. ఇప్పటి వరకు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య 31 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 12 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఇక స్వదేశంలో భారత్ 5 మ్యాచ్‌ల్లో గెలవగా.. దక్షిణాఫ్రికా 4 మ్యాచ్‌ల్లో గెలిచింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గాయాలతో భారత జట్టుకు దూరమైన టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చారు. కటక్ టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ ఇద్దరి రాకతో టీమిండియా బలం పెరగ్గా.. టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మెడ నొప్పితో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌తో పాటు టీ20 సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఆడనుండగా.. హైదరాబాద్ స్టార్ తిలక్ వర్మ నాలుగో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. గత కొంత కాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు ఈ సిరీస్ కీలకంగా మారనుంది. అతనిపై విమర్శలు తగ్గాలంటే బ్యాట్ ఝులిపించాల్సిందే. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఆడనుండగా.. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్పిన్నర్లుగా ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కనుంది. హిట్టర్ గురించి ఆలోచిస్తే జితేష్ శర్మ తుది జట్టులోకి వస్తాడు. స్పెషలిస్ట్ పేస్ బౌలర్‌గా బుమ్రా ఆడనున్నాడు. ఒకవేళ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌పై వేటు పడుతుంది. సౌతాఫ్రికాతో మూడో వన్డేలో కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. కానీ టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతను బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

టీ20 సిరీస్‌లోని మ్యాచ్‌లు టీవీలో స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. ఇక ఆన్‌లైన్, మొబైల్ ఫోన్‌లలో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. జియో సిమ్ వినియోగదారులు ప్రత్యేక రిచార్జ్ ప్లాన్స్ కలిగి ఉంటే.. వారికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా వస్తుంది. హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారు మ్యాచ్‌లను ఉచితంగా చూడొచ్చు.

**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

### టీ20 సిరీస్ షెడ్యూల్ ఇదే..

1. తొలి టీ20–డిసెంబర్ 9న (కటక్)
2. రెండవ టీ20–డిసెంబర్ 11న (ముల్లాన్‌పూర్)
3. మూడవ టీ20–డిసెంబర్ 14న (ధర్మశాల)
4. నాలుగవ టీ20–డిసెంబర్ 17న (లక్నో)
5. ఐదవ టీ20–డిసెంబర్ 19న (అహ్మదాబాద్)

## భారత జట్టుకు ఐసీసీ భారీ జరిమానా

భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య డిసెంబర్ 9 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. కాగా.. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియాకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారీ షాక్ ఇచ్చింది. భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానాగా విధించింది.భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరిగింది. ఈ సిరీస్‌లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో భారత జట్టు నిర్ణీత సమయంలో తన ఓవర్ల కోటాను పూర్తి చేయలేకపోయింది. స్లో ఓవర్ రేటును నమోదు చేసినందుకు గాను ఐసీసీ చర్యలు తీసుకుంది. నిర్ణీత సమయానికి భారత్ రెండు ఓవర్లను తక్కువగా వేసినట్లు ఐసీసీ తెలిపింది. నిబంధనల ప్రకారం ఒక్కో ఓవర్‌కు 5 శాతం చొప్పున మొత్తం రెండు ఓవర్లకు గానూ 10 శాతం ఫైన్ పడింది. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఈ శిక్షను ఖరారు చేశారు. అయితే చేసిన తప్పును, విధించిన శిక్షను టీమిండియా కెప్టెన్ కేఎల్ రాహుల్ అంగీకరించాడని.. ఇక దీనిపై ఎలాంటి తదుపరి విచారణ ఉండదని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. కాగ వన్డే సిరీస్‌ను భారత్ 2–1తో కైవసం చేసుకుంది. ఇక మంగళవారం అనగా రేపటి నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌కు కటక్ ఆతిథ్యం ఇవ్వనుంది.

## ఐసీసీ, బీసీసీఐకి జియో హాట్‌స్టార్ షాక్

### స్ట్రీమింగ్ పార్ట్‌నర్ బాధ్యతల నుంచి నిష్క్రమణ

క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. మరికొద్ది రోజుల్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కి ముందు ఇంటర్నేషనల్ క్రికెట్ మండలి (ఐసీసీ)తో పాటు భారతీయ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కు షాక్ తగిలింది. ఇప్పటి వరకు టీమ్ఇండియా మ్యాచ్‌లకు స్ట్రీమింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. ఇప్పుడు ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే T20 ప్రపంచ కప్ 2026కి ముందు జియోహాట్‌స్టార్ తన ఐసీసీ ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ హక్కుల ఒప్పందం నుంచి ముందుగానే వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ ఇప్పుడు కొత్త భాగస్వాములను వెతకాల్సి ఉంది. తాజా వెలువడిన ఓ మీడియా నివేదిక ప్రకారం.. టీమ్ఇండియా మ్యాచ్‌లకు బ్రాడ్‌కాస్టింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. భారీ ఆర్థిక నష్టాల కారణంగా నాలుగేళ్ల హక్కు ఒప్పందాలను మరో రెండేళ్ల ఉండగానే పక్కకి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని జియో హాట్‌స్టార్ ఐసీసీకి తెలియజేసిందట. దీనికి ప్రత్యామ్నాయంగా కొన్ని బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలను సంప్రదించినా వాటి నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దీంతో 2026–29 ఏడాదికి భారతదేశ మీడియా హక్కుల కోసం ఐసీసీ కొత్త బిడ్డింగ్ సైకిల్‌ను ప్రారంభించిందని, దాదాపు 2.4 బిలియన్ డాలర్ల కోసం చూస్తుందని నివేదిక పేర్కొంది. ఈ హక్కుల కోసం సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియోలను ఓటీటీ వేదికలను స్ట్రీమింగ్ భాగస్వామిగా సంప్రదించినట్లు సమాచారం. కానీ, ఐసీసీ పెట్టిన భాగస్వామ్య ఖర్చు కారణంగా ఆయా ఓటీటీ సంస్థలు వెనుకాడుతున్నాయని తెలుస్తోంది. ఇదే నిజమైతే..ఇప్పుడీ వార్త ఐసీసీని ఇబ్బందుల్లోకి నెట్టినట్లే. ఎందుకంటే రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. అయితే ఈ విషయంపై అత్యున్నత క్రికెట్ బోర్డు లేదా జియోస్టార్ అధికారికంగా ఏమీ ప్రకటించలేదు. కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న భారత్ , దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసేందుకు జియో హాట్‌స్టార్ సిద్ధమవుతోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ముందుగా ఆడిన లీగ్ మ్యాచ్‌ల ఫలితాల ద్వారా ఒక్కో గ్రూప్ నుంచి మొదటి రెండు జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకుంటాయి. ఆ రౌండ్ తర్వాత సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.




## టెస్ట్, టీ20ల్లోకి షకీబ్ అల్ హసన్ రీఎంట్రీ

బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్‌ను ఉపసంహరించుకున్నాడు. మూడు ఫార్మాట్లలోనూ జాతీయ జట్టుకు ఆడాలని కోరుకుంటున్నట్లు షకీబ్ తెలిపాడు. గతేడాది టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి షకీబ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. ఈ మేరకు ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించాడు.తాను అధికారికంగా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ కాలేదని బంగ్లా మాజీ కెప్టెన్ షకీబుల్ హసన్ వ్యాఖ్యానించాడు. ఈ విషయాన్ని మొదటిసారి వెల్లడిస్తున్నానని అన్నాడు. బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లి వన్డే, టెస్ట్, టీ20 పూర్తి సిరీస్ ఆడి, రిటైర్ కావడమే తన ప్రణాళిక అని చెప్పాడు. “నా ఉద్దేశ్యం ఏమిటంటే నేను అన్ని ఫార్మాట్లలో సిరీస్ ఆడి రిటైర్ అవ్వాలనుకుంటున్నాను. నేను బంగ్లా జట్టులోకి తిరిగి రావడంపై ఆశాజనకంగా ఉన్నాను. అందుకే నేను టీ20 లీగ్స్ ఆడుతున్నాను. నా రీఎంట్రీ ఉంటుందని భావిస్తున్నాను. అభిమానులు నాకు ఎప్పుడూ మద్దతు ఇచ్చారు. వారికి కృతజ్ఞతగా సొంతగడ్డపై ఒక సిరీస్ ఆడి గౌరవంగా వీడ్కోలు చెప్పాలని ఉంది. ఆ సిరీస్‌లో నేను బాగా ఆడానా లేదా అన్నది ముఖ్యం కానే కాదు. ఫ్యాన్స్ ఏదైనా తిరిగి ఇవ్వాలన్నదే నా కోరిక.” అని షకీబ్ చెప్పాడు.బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌పై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈబీసీ) కొన్నాళ్ల క్రితం నిషేధం విధించింది. ఇంగ్లాండ్ లో జరిగే పోటీల్లో బౌలింగ్ చేయకుండా షకీబ్‌పై వేటు వేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కౌంటీ ఛాంపియన్ షిప్‌లో సర్రే తరఫున బరిలోకి దిగాడు షకీబ్. ఓ మ్యాచ్‌లో బౌలింగ్ యాక్షన్‌పై ఫీల్డ్ అంపైర్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. దీంతో విచారణ చేపట్టిన ఈసీబీ షకీబ్‌పై చర్యలకు ఉపక్రమించింది. ఆ తర్వాత వెంటనే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కూడా షకీబ్‌పై బ్యాన్ విధించింది. ఇదే విషయంపైనా పాడ్ కాస్ట్‌లో షకీబ్ స్పందించాడు.కౌంటీ ఛాంపియన్ షిప్‌లో సర్రే తరఫున ఆడుతున్నప్పుడు తాను కొంచెం ఉద్దేశపూర్వకంగానే చట్టవిరుద్ధమైన బౌలింగ్ యాక్షన్‌తో బౌలింగ్ చేశానని షకీబ్ అల్ హసన్ వెల్లడించాడు. “నా కెరీర్‌లో టెస్ట్ మ్యాచ్‌లో నేను ఎప్పుడూ 70 ఓవర్లు బౌలింగ్ చేయలేదు. నేను టౌంటన్‌లో సోమర్ సెట్‌తో జరిగిన నాలుగు రోజుల మ్యాచ్‌లో బాగా అలసిపోయాను. ఉద్దేశపూర్వకంగా అలాంటి బౌలింగ్ యాక్షన్‌తో బౌలింగ్ చేశాను.” అని షకీబ్ చెప్పాడు.గతేడాది బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ ప్రభుత్వం అధికారం కోల్పోయింది. అయితే 2024 మే నుంచి షకీబ్ అల్ హసన్ ఆ దేశానికి తిరిగి వెళ్లకపోవడం గమనార్హం. అందుకు ప్రధాన కారణం అవామీ లీగ్ మాజీ ఎంపీ అయిన షకీబ్‌పై హత్య కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కావడమే. అయితే షకీబ్ పాకిస్థాన్, భారత్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. కాన్పూర్‌లో భారత్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో అతడు చివరిసారిగా బరిలోకి దిగాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్లో బరిలో దిగలేదు.38 ఏళ్ల షకిబ్ అల్ హసన్ బంగ్లాదేశ్ తరఫున 71 టెస్టుల్లో 4609 పరుగులు చేశాడు. అందులో ఐదు శతకాలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే టెస్టు క్రికెట్‌లో 242 వికెట్లు తీశాడు. 247 వన్డేల్లో 7570 పరుగులు బాదాడు. 317 వికెట్లు పడగొట్టాడు. 129 టీ20ల్లో 2551 రన్స్, 149 వికెట్లు చేజిక్కించుకున్నాడు.







### 2027 వన్డే ప్రపంచకప్ స్క్వాడ్‌లోకి

## రోహిత్, కోహ్లీ ఎంట్రీ

టెస్టులు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, టీమిండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో అద్భుత ప్రదర్శన కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ, 2027 వన్డే ప్రపంచ కప్ కోసం వీరిద్దరూ జట్టు ప్రణాళికలో ఉన్నారా లేదా అనే విషయంలో బీసీసీఐ ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో, టీమిండియా మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌లను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రోహిత్ శర్మ ఆస్ట్రేలియా పర్యటనలో ‘ప్లేయర్ ఆఫ్ ది సిరీస్’గా నిలవగా, విరాట్ కోహ్లీ దక్షిణాఫ్రికా సిరీస్‌లో అదే అవార్డును గెలుచుకుని తమ సత్తా చాటారు. కానీ, 2027 ప్రపంచ కప్ ఇంకా చాలా దూరంలో ఉందని, అప్పుడే రోహిత్, కోహ్లీల భవిష్యత్తుపై క్లారిటీ ఇవ్వలేమని గంభీర్, అగార్కర్‌లు చెబుతూ వస్తున్నారు. దీనిపై దేవాంగ్ గాంధీ స్పందిస్తూ, ఈ సీనియర్ ఆటగాళ్లను పక్కన పెట్టే ఆలోచన చేయవద్దని హెచ్చరించారు.“రోహిత్, కోహ్లీ జట్టులో ఉన్నంత కాలం, ప్రణాళికలు వారి చుట్టూనే తిరగాలి. మేనేజ్మెంట్ ఇప్పటి నుంచే కేవలం 20 మంది ఆటగాళ్ల పూల్‌ను సిద్ధం చేసుకోవాలి. 2019 ప్రపంచ కప్‌నకు ముందు నంబర్ 4 స్థానంలో ఎవరినీ సెటిల్ చేయకపోవడం వల్ల సెమీఫైనల్స్‌లో ఇబ్బంది పడ్డాం. అలాగే 2023 ప్రపంచ కప్‌లో కూడా వన్డే రికార్డు సరిగా లేని సూర్యకుమార్ యాదవ్‌ను ఆడించాల్సి వచ్చింది. ఇలాంటి తప్పులు మళ్లీ జరగకూడదు” అని గాంధీ టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు.గాయాల బెడదను దృష్టిలో ఉంచుకుని రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని గాంధీ సూచించారు. “ఒకవేళ ప్రపంచ కప్ సమయంలో కేఎల్ రాహుల్ గాయపడితే, పంత్ లేదా మరో వికెట్ కీపర్ సిద్ధంగా ఉండాలి. 2019లో పంత్ కేవలం 5 వన్డేల అనుభవంతోనే జట్టులోకి వచ్చాడు. అలాంటి పరిస్థితి రాకూడదు” అని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తానికి, సీనియర్ల ఫామ్‌ను, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 2027 ప్రపంచ కప్ కోసం ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మాజీ సెలెక్టర్ సూచించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## 20 నిముషాల పాటు
# వెంకీ సందడి
### దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణెశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు. ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



## అఖండ 2కు తొలగిన అడ్డంకులు
### 12న విడుదలకు మార్గం సుగమం: తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు.

'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు అభిమానులు భావిస్తున్నారు.

## కిడ్నాప్ అత్యాచరం కేసులో తీర్పు
### మళయాల నటుడు దిలీప్‌ను నిర్దోషిగా తేల్చిన కోర్టు

కేరళలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో కేరళ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ నటి అపహరణ, అత్యాచారం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ మలయాళ నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చింది. ఈ మేరకు ఎర్నాకులం కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు నటుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు దిలీప్‌ను అరెస్ట్ కూడా చేశారు. అయితే బెయిల్‌పై అతడు రిలీజ్ అయ్యారు. ఇక ఎనిమిదేళ్లపాటూ సాగిన ఈ కేసులో కోర్టు నేడు సంచలన తీర్పు వెలువరించింది. ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించలేకపోయిన కారణం చేత ఎర్నాకులం సెషన్స్ కోర్టు దిలీప్‌ను నిర్దోషిగా తేల్చింది. ఈ మేరకు సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. దిలీప్ సహా ముగ్గురిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఇక అత్యాచారం, కుట్ర కేసులో మరో ఆరుగురిని దోషులుగా తేల్చింది.



## రాజాసాబ్‌కు రిలీజ్
# కష్టాలు లేవు
### పీపుల్ మీడియా అధినేత విశ్వప్రసాద్

బాలకృష్ణ 'అఖండ 2' సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా, ఆ సినిమా అనూహ్యంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుందేమో అన్న ఆందోళన సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచి వాయిదాలు పడుతూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ఎ÷ఎజ ఎంట్టంల్ల÷న్మెంట్ సంస్థ, 'రాజాసాబ్'లో తాము పెట్టిన 218 కోట్ల పెట్టుబడికు సంబంధించిన ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్దిష్ట టైమ్‌లైన్‌లో పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. ఆ వివాదం అప్పటికి సద్దుమణిగినా, ఇప్పుడు అఖండ 2 సమస్యలతో మళ్లీ 'రాజాసాబ్' రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఓ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.

రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న పెట్టుబడులన్నీ క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా పూర్తి చేశాం. కొద్దిపాటి వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ జరిగే సమయానికి అవి కూడా క్లియర్ అవుతాయి. 'రాజాసాబ్' సంక్రాంతికి ఎటువంటి సందేహం లేకుండా రిలీజ్ అవుతుంది,' అని అన్నారు. సినిమాల రిలీజ్‌కు చివరి నిమిషంలో అడ్డంకులు సృష్టించడం వల్ల బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్స్ మొత్తం వేలాది కుటుంబాలు నష్టంలో పడుతాయి. భవిష్యత్తులో థర్డ్ పార్టీ వ్యక్తులు ఇలాంటి అంతరాయాలు కలిగించకుండా కఠినమైన చట్టపరమైన మార్గదర్శకాలు అవసరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న 'రాజాసాబ్'ను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తుండగా, ప్రభాస్ కొత్త అవతారంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాత వ్యాఖ్యలతో ఇప్పుడు ఫ్యాన్స్ కొంతవరకు ఊరటచెందారు.




## భర్త మహాశయులకు విజ్ఞప్తి
# నుంచి మరో పాట




టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్.

అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయిస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## మీరు ఊహించని మరో చీకటి ప్రపంచం
### మరో హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల



ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి.కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి. సౌండ్ డిజైన్ హార్రర్ సినిమాలకు ఎంత ముఖ్యమో ఈ సినిమా సౌండ్ డిజైనింగ్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తుందేమో అనిపిస్తుంది. డిసెంబర్ 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ చివరలో వచ్చే ట్విస్ట్ లు, ఫాస్ట్ కట్స్ సినిమా మీద ఒక క్యూరియాసిటీని అయితే క్రియేట్ చేశాయి.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**